రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# 29న జుంటుపల్లికి భట్టి, స్పీకర్ రాక

## రూ.220 కోట్ల పనులకు శంకుస్థాపన

**యాలాల, జూలై 26, ప్రభాతవార్త :**
ఈనెల 29న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు యాలాల మండలం జుంటుపల్లికి వచ్చేయనున్నారని ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి తెలిపారు. రూ.220 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు.
రూ.200 కోట్లతో ఇంటిగ్రెడెడ్ స్కూలుకు, ఆరు సబ్ విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తారు. జుంటుపల్లి రామాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే శంకుస్థాపన కార్యక్రమం చేపడతారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం తాండూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు, రుణాల పంపిణీలో పాల్గొంటారు

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు

## దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్



**దౌల్తాబాద్, జూలై 26 ప్రభాతవార్త:** మద్యంతాగివాహనాలు నడపరాదని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని దౌల్తాబాద్ఎస్సై బి. రాజ్‌కుమార్అన్నారు. మండలకేంద్రంలో శనివారంరోజు మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తిపైకేసు నమోదు చేశారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ..ట్రాఫిక్‌నియామాలైనట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్ లాంటివి చేస్తే కఠినంగా చట్టపరంగా మోటార్ వెహికిల్ చట్టంకింద జరిమానాలు విధించివాహనాలు సీజ్‌చేయడంజరుగుతుందనిఅన్నారు. మద్యం త్రాగిడ్రైవింగ్‌చేస్తేఅట్టి వ్యక్తులపైకేసులునమోదుచేయడం జరుగుతుందని, ప్రజలందరు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరిస్తూ వారి కుటుంబాలకుఇంటిపెద్దదిక్కులుకోల్పోకుండా చూసుకోవాలని ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిండుకున్న లఖ్నాపూర్ ప్రాజెక్టు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- ప్రాజెక్టును సందర్శించిన వికారాబాద్ జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి



**పరిగి జూలై 26 ప్రభాతవార్త :** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు పరిగి మండలంలోని లఖ్నాపూర్ ప్రాజెక్టు నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండుకుని జలకళను సంతరించు కుంది. నిండుకుండలా మారి అలుగు పారుతుండటంతో పర్యాటకులు, పరిసర ప్రాంతాల యువకులు ప్రాజెక్టును సందర్శిస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ శనివారం నాడు , పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని లఖ్నాపూర్ ప్రాజెక్ట్ ను సందర్శించి, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్ట్ వద్ద నీటిమట్టం, పరిసర ప్రాంతాల్లోని ప్రజలతో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, ప్రాజెక్టుల వద్ద ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు తలెత్తితే, వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ఆయా మార్గాలను మూసివేస్తామని స్పష్టం చేశారు... ప్రజల భద్రత కొరకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు మానుకోవాలన్నారు. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు, పాత ఇండ్లలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు...అత్యవసర పరిస్థితులలో డయల్ 100 లేదా స్థానిక అధికార యంత్రాంగానికి సమాచారం అందించాలని ఎస్పి తెలిపారు.. జి ల్లా ప్రజలు పోలీసులతో సహకరించి, వర్షాల వల్ల కలిగే నష్టాలను నివారించాలని ఎస్పి నారాయణ రెడ్డి తెలిపారు. పరిగి డిఎస్పి శ్రీనివాస్ , పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన్ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిండు కుండల్లా చెరువులు



చౌడపూర్ జూలై 26 ప్రభాతవార్త : నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకుమండలం లోనిపల ుగ్రామాలో చెరువులు, కుంటలు నిండు కుండలామారాయి ..పలు గ్రామాల్లో రోడ్లె బురదమయంగా మారివాహనాలరాకపోకలకు అంతరాయం కులుగుతుంది .కొన్నిచోట్ల గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.. మండల పరిధిలోని కొత్తపల్లి చెరువు అలుగు పారుతోంది..కొన్నిగ్రామాల చెరువులు రేపో, మాపో అలుగు పారడానికి నిండుకున్నాయి. విత్తనాలు నాటి వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు, వర్షాలు భరోసాను నింపాయి.

# సీజనల్‌వ్యాధుల పై సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త:**
జిల్లాలో సీజనల్ వ్యాధుల స్థితిగతులపై రాష్ట్ర వైద్య విద్య శాఖ సంచాలకులు డాక్టర్ నరేందర్‌కుమార్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుశాయిగూడలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి ఆయన డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి, సంబంధిత అధికారులతో ఆయన సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య విద్య శాఖ సంచాలకులు డాక్టర్ నరేందర్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణకు ముందస్తు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత కాలానికనుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల అప్రమత్తంగ అధికారులు ఉండాలన్నారు. జ్వరం, డెంగ్యూ, మలేరియా, పలు వ్యాదుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ల్యాబ్ సదుపాయాలు, మందుల నిల్వలు, పలు అంశాలపై ఆయన సమీక్షించారు. ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనాఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్యకేంద్రాలను సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం

**కొడంగల్, జులై 26భాతవార్త :** ఫర్టిలెజర్ షాపుల యజమానులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం హెచ్చరించారు. శనివారం ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏఓలతో కలిసి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో ఎరువుల ధరల పట్టికలు, రిజిస్ట్రర్‌లు, నాణ్యత తదితర వాటని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులను కచ్చితంగా ఎంఆర్పీ ధరలకు విక్రయించాలని సూచించారు. ఇపీఓఎస్‌లో చూపి నిల్వలు, భౌతికంగా ఉన్న నిల్వల మధ్యవ్యతాసంఉండకూడనిషాపుల యజమానులకు సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే ఎఫ్‌సీఓ 1985 నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యూరియా ఎరువు సమృద్ధిగా లభ్యమవుతుందని, రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. వర్షాకాలంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం వానలకు దొడ్డు యూరియా వాడటమే ఉపయోగకరమని తెలిపారు. అనంతరం డీఈఓ కొడంగల్ డివిజన్ సిబ్బంది, ఏడీఓ, వ్యవసాయ అధికారులకు ఏఓలకు, వ్యవసాయ విస్తరణ(ఏఈఓ) అధికారులతో కలిసి వ్యవసాయ శాఖ అద్వర్యంలో అమలవుతున్న పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసి తదితరులు పాల్గొన్నారు.

# యుపిహెచ్‌సిని తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి యుపిహెచ్‌సి (ప్రాధమికోన్నత ఆరోగ్యకేంద్రం)ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి తనిఖీ చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి యుపిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించి కలెక్టర్ తనిఖీ చేశారు.
ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున హాస్పిటల్ పైకప్పు నిమ్ము రాకుండ నీటి నిల్వ లేకుండా స్లాబ్‌పై టార్పెంట్ షీట్ వేయిస్తే నీరు లోపలికి రాకుండా నివారించవచ్చని అన్నారు. ఆరోగ్యకేంద్రంకు రోజుకు ఎంత మంది ఓపి పేషంట్స్ వస్తారని, వారి నమోదు ఏ విధంగా రిజిష్టర్ చేస్తున్నారన్న దాన్ని ఆన్‌లైన్ పరిశీలించారు. మొదటిసారి వచ్చిన వారికి రిజిష్ట్రేషన్ ఆధార్‌కార్డు నెంబర్‌తో నమోదు చేయటం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ మమత కలెక్టర్‌కు వివరించారు. ఎఎన్‌సి, బిపి, షుగర్ పరీక్షలు పేషంట్లు రెగ్యులర్‌గా వస్తున్నారా అని ఆమెను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.
ఇంటింటికి వెళ్లి టెస్టులు చేయటం జరుగుతుందని డెంగ్యూ నిర్ధారణ అయితే కుటుంబ సభ్యులందరికి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని డాక్టర్ వివరించారు. వెనక ప్రహరీగోడకు గేట్ అవసరమని, ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. హాస్పిటల్‌లోని మెడికల్ స్టోర్ రూమ్‌ను, ల్యాబ్‌ను, ఎక్స్ రే, సిటీస్కాన్ విభాగాలను కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి, మెడికల్ ఆఫీసర్ మమత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి యుపిహెచ్‌సిని తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి దృశ్యం

# పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ రాధికగుప్తా,కమిషనర్



శామీర్‌పేట ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న కమిషనర్, తదితరుల దృశ్యం

### శామీర్‌పేట ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన వైనం

**శామీర్‌పేట, జూలై 26, ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాలలో పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండ ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సూచించారు. శనివారం శామీర్‌పేటలోని ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలకు ఎంత మంది విద్యార్థులు రోజు హాజరుఅవుతున్నారని, విద్యా బోధన విధానాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చిన్నారి విద్యార్థులతోనూ ఆమె మాట్లాడారు. భారీగ వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రభలకుండ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని దీనిలో మాత్రం రాజీ పడవద్దని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల గదులను, వంట గదిని, పాఠశాల పరిసరాలను తిరిగి పరిశీలించారు. పాఠశాలకు పలు మరమ్మతు పనులు నిర్వహించాలని ఉపాధ్యాయులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకరాగ, మరమ్మతులకు కావలసిన నిధుల కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పాఠశాల ప్రాంగణంలో పరిసరాలలో అంగన్‌వాడి కేంద్రం నిర్వాహణకు ఒక గదిని కేటాయించాలని విద్యాశాఖ అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఎంఎన్‌ఆర్ జ్యోతి, ఇన్‌చార్జి డిడబ్లుఒ శారద, తదితరులు పాల్గొన్నారు.

### స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

**శామీర్‌పేట, జూలై 26, ప్రభాతవార్త**
స్వయం సహాయక సంఘాల మహిళలకు చేయూత నిస్తూ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్‌లో మహిళాశక్తి గ్రూపుల చేత ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వంటకాలను తయారు చేసిన వాటిని ఆమె పర్యటించి పరిశీలించారు. దీనికి ముందుగా హకీంపేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాకు ఎన్‌సిసి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుందన్నారు. దీనిలో భాగంగా మహిళా సంఘాల వారికి క్యాంటీన్లను కేటాయించి ప్రోత్సహిస్తుందన్నారు. తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్‌కోర్టులను ఆమె పంపిణీ చేశారు. వర్షాకాలం కావటంతో పారిశుద్య కార్మికులు రోగాల బారిన పడకుండ ఉండటానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు, ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్‌ఆర్ జ్యోతి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫుడ్‌ఫెస్టివల్ లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఎంఎన్‌ఆర్ జ్యోతి, మహిళలు, తదితరుల దృశ్యం

# ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు ఆదేశాలు ఇవ్వాలి

**రూ.700కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి,పీఆర్టీయూటీఎస్ రాష్ట్రష అధ్యక్షులు గుండు లక్ష్మణ్**

కొడంగల్, జులై 26భాతవార్త : ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఇంప్లీటెంట్ చేసేందుకు అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అద్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొడంగల్ పట్టణంలోని రెడ్డిబసిరెడ్డి గార్డెన్‌లో పీఆర్టీయూ మండల అద్యక్షులు అబ్దుల్‌హాక్ అధ్యక్షతన పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు యాదగిరి పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేబినెట్‌లో తీర్మానం చేసి నెలకు ఇస్తామన్న రూ.700కోట్ల పెండింగ్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని, అలాగే గత నెల చెల్లించని రూ.517 కోట్లు, పస్తుత నెలవి రూ.700లతో కలిపి రూ.1217 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఇంప్లిమెంట్ చేయడానికి అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈనెల ఆఖరులోపు ఈహెచ్‌ఎస్ నూతన నిబంధనలు రూపొందించి ఆగష్టు మొదటి వారంలో ఈహెచ్‌ఎస్ ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు 57 మెమో ద్వారా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. సీపీఎస్ రద్దు చేయడానికి ప్రభుత్వం మెనిఫెష్టోలో పెట్టిన విధంగా వెంటనే సీపీఎస్ రద్దును అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మేన్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు కంప్యూటర్‌లు అందించడం జరిగిందన్నారు. నేడు ప్రైవేట్ పాఠశాలల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తున్నానని రాజేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండల విధ్యాధికారులు రామ్‌రెడ్డి, హరిలాల్, విజయ్‌రామారావు, వెంకటస్వామి, ఉమ్మడి మహబుభ్‌నగర్ జిల్లా మాజీ అద్యక్షులు గట్టు వెంకట్‌రెడ్డిలతో పాటు స్దానిక పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఉపాద్యాయులు వీరేషంగౌడ్, శరణ్‌కుమార్, సులేమాన్, వెంటయ్య పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణతోనే ప్రజల కు ఆరోగ్యం

**కీసర, జులై 26, ప్రభాతవార్త:** పర్యావరణంతోనే ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడుతాయని దమ్మాయి గూడ మున్సిపల్ కమీషనర్ ఎస్. వెంకట్ రెడ్డిఅన్నారు. శనివారం మున్సిపాలిట పరిధిలోని 12వ వార్డు సాయిప్రియ కాలనీలో వంద రోజుల ప్రణాళికకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం కోసం ప్రతిఒక్కరూపాటుపడా లన్నారు. వనమహోత్సవంలో బాగంగా ప్రజలకు మున్సిపల్ సిబ్బంది 1850 పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి పొడి, తడి వ్యర్దాలను వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు వీధి, పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం జరుగుతుందన్నారు. భూగర్బ మురికి కాలువలో మున్సిపల్ సిబ్బందితో చెత్తను తొలగించడం జరిగిందన్నారు. చెత్త ఆటోలు వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలని రోడ్డకు ఇరువైపులా ఏవరైనా చెత్తనువేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. డిఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, మాజీ కౌన్సిలర్ పడాల అనురాధ యాదగిరిగౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మిషనరీస్ ఆస్తులపై కన్ను

## విలియమ్‌మూన్ భూముల ఆక్రమణకు యత్నం

**కడీలుకూల దోసిన క్రిస్టియన్ అసోసియేషన్**
**తాండూరులో ఉద్రిక్తత**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త :** క్రిస్టియన్ మిషనరీస్‌కు చెందిన ఆస్తులపై కబ్జాకోర్ల కన్ను పడింది. తెలంగాణ వ్యాప్తంగా వందలాది ఎకరాల విలువైన భూములు ఉండగా హైదరాబాద్ రీజియన్‌లో వందల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. వీటి ఆలనా పాలనా సరిగ్గా లేకపోవడంతో ఆక్రమణదారులు గద్దల్లా వాలిపోతున్నారు. అందులో భాగంగా తాండూరు నడిబొడ్డున గల మిషనరీస్‌కు చెందిన విలియమ్ మూన్ ఆస్తులను ఆక్రమించేందుకు కొంతమంది యత్నించారు. ఇందిరానగర్ పరిసరాలలో 36 గుంటల భూముల్లో కడీలు పాతేందుకు సిద్ధం అవుతుండగా సమాచారం తెలుసుకున్న క్రిస్టియన్ సంస్థలు పెద్ద ఎత్తున తరలివచ్చాయి. పలు కడీలను పగులగొట్టి ఆందోళన చేపట్టారు. తాండూరు పట్టణం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై సర్వేనెబరు 61, 62లో 33 ఎకరాల విలియమ్ మూన్ స్కూలు ఆవరణ ఉంది. హైదరాబాద్ రీజియన్ పరిధిలో మొయినాబాద్, వికారాబాద్, జహీరాబాద్, తాండూరు, చంద్రకల్ ప్రాంతాలలో స్కూళ్లు, స్టాన్లీ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలను మిషనరీస్ నిర్వహణలో ఉన్నాయి. ఆయా ప్రాంతాలలో వివిధ పేర్లతో విద్యాసంస్థలను నడుపుతున్నారు. 70 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర గల తాండూరు విలియమ్‌మూన్స్ స్కూలు భూములకు మార్కెట్ విలువ ప్రకారం రూ.66 కోట్ల పైమాటే అంటున్నారు. ఇందులో ఇందినగర్‌కు ఆనుకుని ఉన్న భూములలో చాలామంది చొచ్చుకొని వచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టారు. విశాలమైన మైదానం ఉన్నా చుట్టూ ప్రహరీగోడ లేనందున ఆక్రమణకు అవకాశం ఏర్పడింది. ఇందులో ప్రస్తుతం 36 గుంటట భూమి వివాదాస్పదంగా మార్చారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్కడ కడీలు పాతేందుకు సిమెంటు దిమ్మెలు తీసుకువచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న తాండూరు, పరిసరాలకు చెందిన క్రిస్టియన్ యువకులు, మత పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు. సుమారు 200 మంది అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టారు. పలువురు యువకులు దిమ్మెలను తొలగించారు. స్కూలుకు సంబంధం లేని బయటి వ్యక్తుల పేరిట డాక్యుమెంట్లు సృష్టించారంటూ మత పెద్దలు ఆరోపించారు. హైదరాబాద్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు జోసెఫ్, డీ.రాజు, తాండూరు పెద్దలు ఆందోళనలో పాల్గొన్నారు. ఉద్రిక్త పరిస్థితి సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. క్రిస్టియన్ పెద్దలను సముదాయించారు. ఈ మేరకు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలా ఉండగా చారిత్రక విలియమ్‌మూన్స్ స్కూలులో ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, దివంగత మాజీ ఎమ్మెల్యే బీ.సంజీవరావు వంటి ఉద్దండులు బాల్యంలో విద్యనభ్యసించారు. ఈ ఆస్తులను పరిరక్షించాలంటూ స్థానిక ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు.






## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**-రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి కమిటీ ప్రకటన**



**అత్తాపూర్ జూలై26,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్‌లో బిజెపి బలోతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పూర్తి స్థాయి నూతన కమిటీని ఆయన ప్రకటించారు. రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి వైస్ ప్రెసిడెంట్‌గా మల్లేష్ చారి ,తొండుపల్లి మల్లేష్ , పి సురేందర్ ,సరిత రెడ్డి జనరల్ సెక్రటరీగా పవన్ ,రాజశేఖర్ రెడ్డి ,సెక్రటరీ కవిత , విష్ణువర్ధన్ రెడ్డి ,అంబిక ,పర్వతాలు యాదవ్ ,ట్రెజర్ శ్రీనివాస్ రెడ్డి ,ఎగ్జిక్యూటివ్స్ మెంబర్‌గా .వెంకటేష్ , గైనేశ్వర్ , జంగయ్య , సాగర్ రెడ్డి , ముత్యం రెడ్డి ,విజయ్ కుమార్ , ప్రకాష్ రెడ్డి ,శివశంకర్ ముదిరాజ్ లను నియమించారు.డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ కుమార్ ముదిరాజ్‌కు పూర్తి స్థాయి కమిటీ నియమాక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే రోజుల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

**అత్తాపూర్ జూలై26,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదయింది.శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై బిఎన్ఎస్ 356(2), 353(బి) 352 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

## స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలి



యాచారం సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**యాచారం,జులై 26, ప్రభాతవార్త :**
యాచారం మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాపా రావు హాజరై మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేక పోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టకొక రోజుకొక మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని, బి ఆర్ ఎస్ ఆచూకీ లేకుండా పోయిందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో నరేంద్ర మోడి అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలం లో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు ఎక్కువ స్థానాలు గెలవాలని అన్నారు. కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండలం ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ ఎన్నికల మండల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డిలు.. మాట్లాడుతూ అందరం సమిష్టిగా కష్టపడి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేసి ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని అన్నారు. కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్ , పగడాల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఏ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

**-కేశంపేట పోలీస్ స్టేషన్‌లో కేశంపేట కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు**



**కేశంపేట జులై 26 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేశంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు సంబంధించి కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హీరోయిన్ల ఫోన్లను టాపింగ్ చేయిస్తున్నారని, అదేవిధంగా తన భార్య ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవమానకర రీతిలో వ్యవహరించడం పట్ల శ్రీధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. శాంతికి భంగం కలిగించేలా వ్యవహరించిన అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో. శ్రీధర్ రెడ్డి తో పాటు మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిసా కరుణాకర్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ, ఎదిరే నాగేష్, శ్రీకాంత్ రెడ్డి, హరీష్ రెడ్డి లు పాల్గొన్నారు

### రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం

**-కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి**

**కేశంపేట జూలై 26 ప్రభాతవార్త :**
షాద్ నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని, మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. కూతురుని కళాశాలకు పంపేందుకు వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు . మృతి చెందిన తండ్రి, కూతురుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాలను నడిపేవారు నెమ్మదిగా నడపాలని సూచించారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది : బండి రమేష్



మీడియాతో మాట్లాడుతున్న బండి రమేష్

**మూసాపేట్, జూలై 26, ప్రభాతవార్త :**
పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద్ద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్‌లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోదన్నారు. ఇక కూకట్‌పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయారని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్‌ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. టిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షి ంచేందుకు హైడ్రా తీసుకువస్తే దాని మీద విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్‌లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడం తోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్‌లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని, ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడారనీ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, కూకట్పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ సమావేశంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల చెర నుంచి మమ్మల్ని కాపాడండి

**హైదరాబాద్, జూలై 26,ప్రభాతవార్త:**
నాలుగు దశాబ్దాలుగా కబ్జాదారుల చెరలో ఉన్న తమ ప్లాట్లను తమకు అప్పగించాలని ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లాడి సందీప్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్.వి. రామమూర్తి, కోశాధికారి కె.రమేష్, సంయుక్త కార్యదర్శి సి. రవికాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా ఐలాహర్ గ్రామంలో 495 ఎకరాల లేఔట్‌లో 1984 నుంచి 89 వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు నాలుగు దశాబ్దాలుగా కబ్జాదారులు ప్లాట్లదారులను బెదిరింపులకు గురిచేస్తూ ప్లాట్ల దగ్గరి రావండా చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాక, స్వానిక ఐలార్ గ్రామస్తులతో దాడులు చేస్తున్నారని వాపోయారు. దీంతో ప్లాట్లు దక్కకపోవడంతో బాధిత 10వేల కుటుంబాలు సతమతమవ తున్నారని తెలిపారు. తాము పొజిషన్‌లో ఉన్నా కబ్జాదారులు నోటరీ పేరిట 700 ఇండ్లు నిర్మించి అమ్మేసుకొంటూ కోట్ల రూపాయలు సంపాదించుకొంటున్నారని పేర్కొన్నారు. గతంలో కలెక్టర్లకు, ఎస్పిలకు దరఖాస్తులు ఇచ్చినా, హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్లాట్లు కొన్నవారిలో 400మందికిపైగా మృతిచెందారని తెలిపారు. త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి, తమ సమస్య విన్నవించుకొంటామని తెలిపారు. తమ ప్లాట్లు తప దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు వేడుకొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు సందీప్‌కుమార్, రామ్మూర్తి, రమేష్ తదితరులు

## ఉత్సాహంగా టిస్కాన్‌యూత్ రెగెట్టా పోటీలు

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:**
క్రీడారాజధాని హైదరాబాద్ వేదికగా 5వ సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ టిస్కాన్ యూత్ ఓపెన్ రెగెట్టా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. దీనికి మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ,సికింద్రాబాద్ క్లబ్ ఉపాధ్యక్షుడు అశ్విన్ సింగ్, టైటిల్ స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న టిస్కాన్ రెడిబిల్డ్ ప్రతినిధి ఆదిత్య జైన్ తో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారిక రెగాటా టీ షర్టులను మంత్రి ఆవిష్కరించి పోటీల్లో పాల్గొంటున్న సెయిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈవెంట్ జూలై 26 నుండి 30 వరకూ ఐదు రోజుల పాటు జరగనుంది. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో భారత్ జట్టు తరపున ప్రాతినిథ్యం వహించేందుకు ఈ పోటీల్లో ప్రదర్శన కీలకం కానుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా యువ సెయిలర్లు యూత్ రెగెట్టా పోటీల్లో పాల్గొంటున్నారు. హైదరాబాద్ ఐకానిక్ సరస్సుగా పేరున్న హుస్సేన్ సాగర్ ఈ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. ప్రతిరోజూ ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు , మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకు రేసులు జరగనున్నాయి. యూత్ ఓపెన్ రెగెట్టాలో నాలుగు ప్రధాన కేటగిరీలుగా ఓపెన్ 420 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు.సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ ఈ పోటీల్లో అత్యుత్తమ సెయిలర్లతో బరిలోకి దిగుతోంది. ఆప్టిమిస్ట్ టీమ్‌లో వనీశా అలంపూర్, శ్రింగరి రాయ్, ఇషి గుప్కా, సృష్టి సింగ్ 4 టీమ్‌లో క్రితిక, రిషిత్ అలంపూర్, దియా పటేల్, అగస్త్య దామిశెట్టి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గత ఏడాది విజేత మాన్యా రెడ్డి ప్రస్తుతం భారత్ దేశం తరపున అమెరికాలో యూత్ వరల్డ్ ఛాంపియన్ షిప్ లో పోటీపడుతుండడంతో ఆమె ఈ పోటీలకు దూరమైంది.



పోటీల ప్రారంభోత్సంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, అశ్విన్‌సింగ్, ఆదిత్యజైన్ తదితరులు

### దాశరథి రచనలు తెలంగాణ ఉద్యమనేపథ్యాన్ని, ఆకాంక్షలను నెరవేర్చాయి : డాక్టర్ దేవేంద్ర

**చిక్కడపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** మహా కవి దాశరథి తన రచనల ద్వారా ఉద్యమనేపథ్యాన్ని, వారి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షని నెరవేర్చాయని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ దేవేంద్ర అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి డా బి. ఆర్. అంబెడ్కర్ అటానమస్ కళాశాల, వెంకట్ కళా సెమినార్ హాల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో దాశరథి శతజయతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దాశరథి రచనల్లోని కవితలు ,పాటలు విద్యార్థులు, అధ్యాపకులు కలిసి వినిపించారు. డా దేవేంద్ర మాట్లాడుతూ దాశరథి జీవితం లోని ఎన్నో ఆసక్తికర విశేషాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా మట్టాశేఖర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు తెలుగు , హిందీ, భాషల్ని ఎన్నుకున్నట్లైతే సులభంగా తమ లక్ష్యాన్ని చేరవచ్చున్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ ప్రో. విష్ణుప్రియా పాట్లాడుతూ దాశరథి వ్యక్తిత్వం, జీవిత విషయాల్ని నేటి యువత తెలుసుకోవాలని అన్నారు. డైరెక్టర్ (ఇవల్యూయషన్) ప్రో. యాదగిరి ప్రసంగిస్తూ భాషా విభాగం వారు ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహించి మహనీయుల జీవితాల్ని అధ్యయనం చేసే లా ప్రోత్సహిహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ముదిగొండ భవాని ,డా. విజేందర్, భాషా విభాగాల అధిపతులు డా. మాధవి, కవిత, అధ్యాపకులు డా. అశోక్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ దేవేంద్ర

### జీవితాంతం కవిగా జీవించిన జ్ఞానపీఠ విశ్వంభరుడు డా. సినారె : చిత్రకారుడు నర్సింగరావు

**నాంపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** జీవితాంతం కవిగా జీవించిన జ్ఞానపీఠ విశ్వంభరుడు డా. సి.నారాయణరెడ్డి అని ప్రముఖ నటుడు, దర్శకుడు, కవి, చిత్రకారుడు బి.నర్సింగరావు శ్లాఘించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో శనివారం జరిగిన డా. సినారె 94వ జయంత్యుత్సవంలో ప్రముఖ కవి, సినీనటుడు, దర్శకుడు, చిత్రకారుడు బి.నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విశిష్ట అతిథులు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ సిల్మానాయక్ తదితరులతో కలిసి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా దక్షిణాసియా విభాగం ఆచార్యుడు డా. అఫ్సర్‌కు డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం, పురస్కారం కింద 25 వేలరూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి ప్రదానంచేసి ప్రసంగించారు. సభాకార్యక్రమానికి ముందు డా. సినారె కర్పూర వసంతరాయలు కావ్యం ఆధారంగా సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు హైదరాబాద్ సమర్పణ, డా. అనుపమ కైలాష్ దర్శకత్వంలో రూపొందిన నృత్య రూపకం వీడియో ప్రదర్శింపబడి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.



అఫ్సర్‌కు డా. సినారె సాహితీ పురస్కారం ప్రదానం చేస్తున్న నర్సింగరావు, శివారెడ్డి, చెన్నయ్య, నాయక్ తదితర అతిథులు

## కార్పొరేట్ ఆసుపత్రులు పేదలకు వైద్య సేవలు అందించాలి

**-మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

**హైదరాబాద్,జూలై 26,ప్రభాతవార్త:**
కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక బాధ్యతలో భాగంగా కొంత మేరకు పేదలకు వైద్య సేవలను అందించాలని మాజీ ఎంపి, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్ అన్నారు. కాచిగూడలోని ప్రతిమ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా మల్టి స్పెషాలిటీ హెల్త్ క్యాంప్‌ను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ బిజెపి నాయకులు కన్నె రమేష్ యాదవ్, ప్రతిమ గ్రూప్ ఆఫ్ హస్పిటల్స్ అకడమిక్, మెడికల్ సర్వీసెస్ విభాగాధిపతి డాక్టర్ జి.హరిచరణ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ ప్రసంగిస్తూ కొవిడ్ కాలం నుంచి వైద్యం ఖరీదుగా మారిందని, ప్రస్తుత రోజుల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. తీవ్రమైన వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే పేదల విషయంలో కార్పొరేట్ ఆసుపత్రులు సానుకూలంగా వ్యవహరించాలని, వారి ప్రాణాలను నిలిపేందుకు సహకరించాలన్నారు.ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో కార్పొరేట్ ఆసుపత్రులకు వస్తున్న పేద ప్రజలు వారు ఊహించిన దాని కంటే ఎక్కువ బిల్లు కావడంతో సర్వం కొల్పోతున్నారన్నారు. రోగాలు వచ్చిన అనంతరం ప్రజలు ఆసుపత్రులకు వెళ్లడం కంటే సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. తన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ప్రతి నెల రెండవ శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని తాము అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతిమ గ్రూప్ ఆఫ్ హస్పిటల్స్ కార్డియాలజిస్టు డాక్టర్ కొండల్ రావు, జనరల్ ఫీజిషన్ డాక్టర్ సుప్రియ, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి, ఆర్థోపెడిక్స్ డాక్టర్ శ్రీకృష్ణ, పల్మనాలజిస్ట్ డాక్టర్ దేదీప్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ శ్రీధర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పూజ కార్యక్రమం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు,భక్తులు

**చార్మినార్,జూలై 26 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం ఆవరణలో శనివారం భాగ్యనగర్ కావడి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ పార్వతులకు సంఘం ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం అత్యంత వైభంగా భవ్య కావడి యాత్ర జరుగుతుందని సంఘం ప్రతి నిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతి నిధులు మాంగే రామ్ తాయల్,సురేంద్ర అగర్వాల్,చంపాలాల్ బైద్,కమల్ కిశోర్ మాలాణి,పంకజ్ వర్మలు పాల్గొన్నారు.

### అన్నివర్గాల ప్రజలకు తోడ్పాటును అందిస్తున్న సంస్థ ఎల్ఐసి

**చిక్కడపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**
భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) అన్నివర్గాల ప్రజలకు ఎంతో తోడ్పాటును సహకారాన్ని అందిస్తోందని ఆ సంస్థ సికింద్రాబాద్ డివిజన్ ముఖ్య సలహాదారు కొటికె విఠల్ అన్నారు. శనివారం ఆ సంస్థ "జీవన్ ఉత్సవ్" పథకంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పాలసీకి గాను నాన్ సింగల్ ప్రీమియము చెక్కును సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్ మేనేజర్ మధుసూదన్‌కు కొటికె విఠల్ అందించారు. ఎన్ఎస్పి కింద ఎక్కువ మొత్తంలో చెక్కును అందించడం గర్వంగా ఉందన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా సేవలందిస్తూ అఖిల భారత దేశంలోనే ఉన్నత స్థానంలో ఉండి తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం ఒక అలవాటుగా చేసుకున్న కొటికె విఠల్ అభినందనీయులు అని వక్తలు కీర్తించారు.

### తోపులాటలో హౌసింగ్‌బోర్డు ఉద్యోగి మృతి

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:**
ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో జరిగిన తోపులాటలో తెలంగాణ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ ఉద్యోగి మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. మెహదీపట్నం ఆర్టీసీ డిపో ముందు ఉన్న ఎంపి గార్డెన్స్ ఫంక్షన్ ప్యాలెస్ యాజమాన్యం గత ఎనిమిదేండ్లుగా హౌసింగ్ బోర్డుకు చెల్లించాల్సిన లీజు డబ్బులు చెల్లించడం లేదు. సుమారు రూ.1.50 కోట్ల బకాయి ఉండటం.. ఎన్ని సార్లు నోటీసులు అందించిన ఫంక్షన్ హాల్ యాజమాన్యం స్పందించకపోవడంతో కార్పొరేషన్ అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఫంక్షన్ హాల్‌ను సీజ్ చేసేందుకు శనివారం తమ సిబ్బందితో కలిసి కార్పొరేషన్ అధికారులు ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లారు.ఈ క్రమంలో ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి కార్పొరేషన్ అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. అది కాస్తా తోపులాటకు దారితీయడంతో అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ ఆర్.జగదీశ్వర్ రావు స్పృహ తప్పి పడిపోయారు. దీంతో తోటి ఉద్యోగులు ఆయనను హుటాహుటినా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జగదీశ్వర్ మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే పోలీసులు సరైన బందోబస్తు కల్పించకపోవడంతోనే తమ ఉద్యోగి చనిపోయారని హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేశంపేట మండలానికి సరిపడా యూరియా

**-రైతులు తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి**

**-యూరియా కొరత పై మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ స్పందన**



**కేశంపేట,జులై 26 ప్రభాతవార్త :**
కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టేలా వ్యవహరిస్తున్నారని,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని కేశంపేట మండలానికి సరిపడా యూరియా అందుబాటులో ఉందని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు వాళ్ళ రాజకీయ స్వలాభం కోసం,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేలా చూసుకోవాలని మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు. కేశంపేట మండలానికి 75 మెట్రిక్ టన్నుల( 1600 బ్యాగులు) యూరియా అందుబాటులో ఉందన్నారు. పిఎసిఎస్ కేశంపేట, పిఎసిఎస్ కొత్తపేట, పిఎసిఎస్ తొమ్మిది రేకుల గ్రామాలలో రైతులకు కావాల్సిన యూరియా నిలువలు ఉన్నాయన్నారు.రైతులు పట్టా దార్ పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి కావాల్సిన యూరియాను తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శిరీష, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముగ్ధమనోహరం అన్విత కూచిపూడి నృత్యప్రదర్శన



అన్వితరాణి కూచిపూడి నృత్యంలో దృశ్యం

**రవీంద్రభారతి, జూలై 26 ప్రభాతవార్త :**
అమెరికాకు చెందిన ప్రముఖ కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో అమెరికాలో స్థిరనివాసం ఏర్పరచుకున్న దుర్గాలావణ్య, వంశీమోహన్‌ల కుమార్తె అన్వితరాణి తమ మాతృదేశం, పుట్టిన భూమిపై మమకారంతో అమెరికాలో ప్రఖ్యాత నాట్యగురువు కళారత్న సుజాత వింజమూరి వద్ద తెలుగుజాతి సొంతమైన కూచిపూడి నృత్య మెళకువలు సంపూర్ణంగా అభ్యసించి అమెరికా నుండి హైదరాబాద్‌కు వచ్చి కూచిపూడి రంగప్రవేశం చేయడం మాతృభూమి, రాష్ట్రం, భాష, కళలపై అత్యంత ప్రేమాభిమానాలను తెలియజేయడం హర్షనీయమని వక్తలు అన్నారు. అన్విత కూచిపూడి రంగప్రవేశంలో దశావతారం, అయిగిరినందిని, గోవర్ధనగిరిధారి, ఎందరో మహానుభావులు, కట్టెదుర, భామప్రవేశం తదితర అంశాలను అత్యంత అద్భుతం ప్రదర్శించి అందరి ప్రశంసలందుకున్నారు. శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కూచిపూడి రంగప్రవేశంకు ముఖ్యఅతిథులుగా ప్రముఖ సినీనటి, మాజీ పార్లమెంటు సభ్యురాలు జయప్రద, సినీనటి లయ, తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్, ఎండి నంగునూరి చంద్రశేఖర్ తదితర ప్రముఖులు విచ్చేసి కళాకారిణిని ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

### గంగపుత్రుల కులవృత్తిరక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

**-గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ డిమాండ్**

**హైదరాబాద్,జూలై 26,ప్రభాతవార్త:**
సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రుల కులవృత్తి రక్షణ కు ప్రత్యేక చట్టం తేవాలని గంగపత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపత్ర రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన జి 6/2016, జిఒ 4/2022 ల ద్వారా మత్స్యకారులైన బెస్త గూండ్ల, గంగపుత్రుల కులవృత్తిలోకి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలోకి ఇతర కులాలను అక్రమంగా చేర్చారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ఎక్స్‌పర్ట్ కమిటీ గంగపుత్రుల కులవృత్తి దోపిడీకి కుట్రలు చేసిందన్నారు. ముదిరాజ్ లు తమ హక్కుల కోసం పోరాడితే మద్దతు ఇస్తామని కానీ, చేపలు పట్టే తమ కులవృత్తిని ఆశిస్తే సహించబోమని హెచ్చరించారు. నూతన సభ్యత్వానికి తీసుకొచ్చిన మెమోను రద్దు చేయాలని కోరారు. 2014 నుంచి 2023 వరకు మూడువేల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు 2 లక్షల సభ్యత్వాలు చేశారని, దీనిపై విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ హస సత్యనారాయణ, కార్యదర్శులు ఎర్రబోకయిన ప్రవీణ్, కుంట ప్రవీణ్, దువ్వల శ్రీకాంత్ సింగారం రవీందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజల సొంతింటి కల సహకారం

**-కాంగ్రెస్ చింతకుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్**



**కేశంపేట జూలై 26 ప్రభాతవార్త :**
గ్రామాలలోని నిరుపేద ప్రజలకు సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం, ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ చింతకుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అన్నారు . శనివారం కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎనిమిది ఇండ్లకు సంబంధించి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 8 ఇండ్లకు గాను ఎనిమిది లక్షల రూపాయలు వారి వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేసినట్లు మల్లేష్ తెలిపారు. ఉండేందుకు ఇండ్లు లేక అష్ట కష్టాలు పడుతున్న మాలాంటి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మాకు ఇండ్లు మంజూరు కావడం, మా నిరుపేద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించేందుకు కృషి చేసిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ కు, షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పోలెమోని పండు, నాగపోగు రాములు, ఉపేంద్ర రెడ్డి, వహబ్ ఖాన్, అజీమ్ ఖాన్, కస్మల్లి, షారుఖ్ ఖాన్, కుమ్మరి రామస్వామి, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు

**సదాశివపేట, జూలై 26, ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీసంగమేశ్వర మందిరంలో శ్రావణమాసం పురస్కరించుకొని 41రోజుల పాటు స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయపూజారులు జి.మోహన్ ఎన్.నారాయణరావులు అన్నారు. వినాయక నిమజ్జనం 41 రోజులపాటు స్థానిక సంగమేశ్వర మందిరంలో సామూహిక రుద్రాభిషేకాలు బిల్వార్చనలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. చేయదలచేవారు రెండు మూడు రోజుల ముందే తెలియజేసి పేరు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఆ సంగమేశ్వరుని కృపతో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు చల్లంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

**-కొమ్ము ఉమేష్‌యాదవ్**

**గజ్వేల్ టౌన్, జులై 26, ప్రభాతవార్త:**
బిసిల కోసం 50 ఏళ్లుగా అనేక ఉద్యమాలు చేసిన రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగాప్రకటించాలని బిసిసంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బిసిలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎన్నుకోవాలని బిసి సంఘ నాయకులు కోరుకుంటున్నారని తెలిపారు.

## గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బూడిద గోపి

**చేర్యాల, జూలై 26, ప్రభాతవార్త:**
కల్లుగీత కార్మికులు వృత్తిలో భాగంగా ఇటీవల ప్రమాదాలకు గురై శాశ్వత వికలాంగులుగా, మరణించిన మృతులకుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి ప్రభుత్వాని కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. తాటి ప్రమాదంలో గాయపడి నడవలేక, మరి కొంత మంది ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలు దీనస్థితిలో ఉన్నాయని వారిని గుర్తించి ప్రభుత్వం నుండి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. అంతకు ముందు బాదితుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌గౌడ్, కెజికెస్ పట్టణాధ్యక్షులు గుడాల గణేష్, కార్యదర్శి పచ్చిమడ్ల రాములు, పట్టణ సొసైటి అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దరాములు, తాళ్ళపల్లి రాజు, పచ్చిమడ్ల వెంకటయ్య, బొంగోని భాస్కర్, రాజయ్య, కృష్ణమూర్తి, నేరేళ్ళ నరేష్, బండి శ్రీనివాస్, మహేందర్, శ్రీనివాస్, సత్తయ్య, నరేష్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్వి రాష్ట్ర సదస్సుకు తరలివెళ్ళిన నాయకులు

**చేర్యాల, జూలై 26, ప్రభాతవార్త:**
బీఆర్ ఎస్వీ రాష్ట్ర శిక్షణ తరగతులకు చేర్యాల మండల యువజన నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శనివారం హైద్రబాద్‌లో భారత రాష్ట్ర సమితి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి కెటిఆర్, హరీష్‌రావు, జగదీశ్వరెడ్డిలు పాల్గొని మాట్లాడినట్లు వారు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు హామీలను ప్రజలకు తెలియజేయాలని వివరించారన్నారు. బిఆర్ఎస్వి రా ష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, కమలాకర్, పట్టణాధ్యక్షులు శ్రీశైలం, సోషల్ మీడియా అధ్యక్షులు బంగారిగల్ల కిరణ్, గోనేపల్లి మహేష్, శ్రీను, భానులు పాల్గొనాలన్నారు.

## ఆధ్యాత్మికతకు ప్రతీక తెలంగాణ బోనాలు

**-సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**



ఆహ్వానపత్రం అందిస్తున్న నిర్వాహకులు

**గుమ్మడిదల జూలై 26, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, దోమడుగు ,అనంతారం గ్రామాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను నేడు ఆదివారం నిర్వహించేందుకు గ్రామస్థులు సిద్ధమవుతున్నారు. ఈసందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా తొట్టెల ఊరేగింపు, పలారం బండి ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని గ్రామ యువకులు శనివారం ట్రస్ట్ కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ, ప్రతి ఏడాది ఇదే తరహాలో అమ్మవారి పూజలు, ఊరేగింపులు నిర్వహించడం ఆనవా యితీగా కొనసాగుతోంది. ఈసందర్భంగా ఆలయం ప్రత్యేకంగా అలంకరించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా ఆకట్టుకుంటాయని అన్నారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాలు పండగ అనేది తెలంగాణ పండగలలో ముఖ్యమైన పండుగగా భావిస్తారని తెలంగాణ బోనాలు సాంప్రదాయకంగా ఆధ్యాత్మికంగా నిర్వహించే కార్యక్రమం అమ్మవారి ఆశీస్సులు ప్రతి వారిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ భరోసా సభ్యత్వం చేసుకోవాలి

**సదాశివపేట, జూలై 26, ప్రభాతవార్త:**
ఫోటో, వీడియో గ్రాఫర్లు కుటుంబ భరోసా సబ్యత్వం నమోదు చేఉకోవాలని సంగారెడ్డి జిల్లా సంఘ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, జిల్లాగౌరవ అధ్యక్షులు బిట్ల రాజును కోరారు. శనివారం సదాశివపేట పట్టణం లోని తుల్జా భవాని స్టూడియోలో విలేకరుల సమావేశాన్ని సంఘ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ ఏర్పాటు చేశారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని వీడియో గ్రాఫర్ల సంఘం కార్యవర్గాలు ఆగస్టు 19 నిర్వహించే ఫోటోగ్రఫీ డే సందర్భంగా రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో. మండలాలలో తమ వంతు విధిగా ఫోటోగ్రఫీ జెండా ఆవిష్కరించాలని. త్వరలోనే ఫోటోగ్రఫీ జెండాలను పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు కుటుంబ భరోసా చెయ్యనివారికి మరో అవకాశం కల్పించి 19వ తేదీన కుటుంబ భరోసా సభ్యత్వం చేసుకోవాలన్నారు. పది రూపాయలు లేదా వంద రూపాయల సభ్యత్వం కల్పించడం జరుగుతుందని, జిల్లా సభ్యత్వం కోసం 100 మాత్రమే అనంతరం తమ వంతు విధిగా 3 వేల రూపాయల శాశ్వత సభ్యత్వ రుసుము ఆగస్టు 19 వరకు అవకాశం కల్పించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు నాగుల విజయకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, సభ్యులు మల్లేశం పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**
**-ప్రమాద అంచున ఉన్న పుల్కల్, పోచారం గ్రామాల**
**-చెరువుకట్టలను సందర్శించిన జిల్లా ఎస్పీ**



పుల్కల్, పోచారం చెరువులను సందర్శిస్తున్న ఎస్పి పరితోష్ పంకజ్

**చౌటకూర్, జూలై 26, ప్రభాతవార్త:**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. గత వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పుల్కల్ మండలంలోని పుల్కల్, పోచారం గ్రామాలలో చెరువుకట్టలు ప్రమాదపు అంచున ఉన్నట్టు సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం పుల్కల్, పోచారం గ్రామాల చెరువులనుసందర్శించారు. వరదప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాదస్థాయికి చేరకముందే ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదన్నారు. పొంగి పొర్లుతున్న వాగులు, వంకలను దాటడానికి ప్రయత్నించ కూడదన్నారు. జలాశయాలు నిండుకుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇళ్లలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రతించాలన్నారు. ఎస్పీ వెంట సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్యగౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

**-ఇన్‌చార్జి సిపి డివి శ్రీనివాసరావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 27 నుంచి ఆగస్టు 11 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని మెదక్ ఎస్‌పి, జిల్లా ఇన్‌చార్జి సిపి డి.వి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, రాల్యీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే కమినరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. నిబంధలను ఉల్లంఘించి డిజె వినియోగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గురుకుల హాస్టల్‌లో హెల్త్ క్యాంపులు

**-యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్**

**మెదక్ టౌన్, జూలై 26, ప్రభాతవార్త:**
వాతావరణంలో మార్పులు కారణంగా, వర్షలు కురవడం వలన హాస్టల్ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కెజిబివి, గురుకులాలు, రెసిడెన్షియల్ హాస్టల్‌లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. స్థానిక హాస్టల్ ప్రత్యేక అధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు సూచనలు చేయాలని, ఉదయం టిఫిన్, రాత్రి భోజనం వేడిగా పెట్టాలని, అధికారులు హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. విష జ్వరాలు, స్కిన్ ఇన్ఫెక్షన్ వంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. జిల్లా వైద్య అధికారి ప్రతి మండలంలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ఆయన కోరారు.

## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి



విశ్రాంత ఆర్మీ జవాన్లను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూలై 26,ప్రభాతవార్త:**
దేశప్రజల రక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవలు,త్యాగాలు వెలకట్టలేనివని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమారెడ్డి అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సిద్దిపేటలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో దేశానికి సేవలందించి పదవీవిరమణ పొందిన ఆర్మీ జవాన్లను శనివారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా అమెమాట్లాడుతూ తమప్రాణాలను సైతం లెక్క చేయకుండా కుటుంబాల్ని వదిలి దేశ సరిహద్దులో రేయింబవళ్లు కాపు కాస్తున్న సైనికులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు. దేశ సరిహద్దుల్లో పహారాకాస్తూ పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలతో జరిగిన యుద్ధాలలో, కార్గిల్ పోరాటంలో వందలాందిమంది సైనికులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశానికి సేవచేస్తున్న సైనికులను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చానాయకులు, విశ్రాంతజవాన్లు మంజులరెడ్డి, మల్లికార్జున్, రేగయ్య పాల్గొన్నారు.

## కేంద్ర బృందం తనిఖీ

**నిజాంపేట్, జులై 26, ప్రభాతవార్త:**
నిజాంపేట్ మండలంలోని రాంరెడ్డిపేట్, బాచేపల్లి, కేంద్ర బృందం హాజరై, ఎన్ఆర్ఈజిఎస్ పనులు తనిఖీ, పెన్షన్, డ్వాక్రా గ్రూపు ద్వారా లబ్దిపొందిన వివరాలు, హౌసింగ్‌స్కీమ్స్ ద్వారా లబ్దిపొందిన వివరాలు గ్రామపంచాయతీ పరిధిలో అన్నిరికార్డులు పరిశీలించారు. ఎన్ఆర్ఈజిఎస్ లేబర్ జాబ్ కార్డు వెరిఫికేషన్, ఐకెపి స్కీమ్స్ ద్వారా రుణాలు, మంజూరు వివరాలు మొత్తం 25మంది లబ్దిదారులకు సెంట్రల్ ప్రభుత్వం నుండి అందుతున్న సౌకర్యాలు వారికి ఉపయోగంగా ఉన్నాయన్న అంశాలు అడిగి తెలుసుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**-బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిరెడ్డి రాంరెడ్డి

**మర్కుక్, జులై 26, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్‌ల ఆదేశాల మేరకు శనివారం మండలకేంద్రం మర్కుక్‌లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య హాజరై మాట్లాడారు. బిజెపి స్థానికంగా బలపడేందుకు ప్రతి కార్యకర్త చైతన్యంతో పనిచేయాలని, బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తల సమావేశం నిర్వహించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు రమేష్‌గుప్త, మాజీ ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తాడూరి మహేష్‌గౌడ్, నాయకులు కొమురయ్యయాదవ్, కుంట సత్యం, అప్పల మల్లేశం, పాల మహేందర్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కొండల్, బాలకృష్ణ, బూత్ అధ్యక్షుడు, శక్తి కేంద్ర ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ దిశగా జాతీయ సదస్సు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్**




కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

**మెదక్ టౌన్, జూలై 26, ప్రభాతవార్త:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్, భారత సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి దక్షిణ ప్రాంత కేంద్రం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో, వికసిత్ భారత్ దిశగా పరిపాలనలో మార్పులను విద్యార్థులు, పరిశోధకులకు పరిచయం చేయడమే లక్ష్యంగా జాతీయస్థాయి సదస్సును నిర్వహించనున్నారు. “ఈ పరిపాలన మరియు కృత్రిమమేధస్సు వికసిత్‌భారత్ కోసం ప్రజాపరిపాలనలో మార్పులు“ అనే అంశంపై ఈ సదస్సు 2025 ఆగస్టు 22, 23 తేదీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ ప్రాంగణంలోని సెమినార్‌హాల్‌లో నిర్వహించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ పాలన, సైబర్ భద్రత, బ్లాక్ చైన్, బిగ్ డేటా వంటి ఆధునిక అంశాలపై నిపుణుల ప్రసంగాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు నిర్వహించనున్నారు. అబ్స్ట్రాక్ట్ సమర్పణకు చివరి తేది: 2025 ఆగస్టు 17 పూర్తి పరిశోధనా పత్రాల సమర్పణకు 2025 ఆగస్టు 20 అని, ఈ జాతీయ సదస్సు పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, అన్నివర్గాలకు ఒక ఉత్తమ వేదికగా నిలుస్తుందని, అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కేసులే

**-యూరియా కొనుగోలు చేసే రైతుల వివరాలు నమోదు చేయాలి**
**-జిల్లా వ్యవసాయాధికారి స్వరూపారాణి**



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి స్వరూపారాణి

**గజ్వేల్, జూలై 26, ప్రభాతవార్త:**
ఎరువుల దుకాణాల డీలర్లు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతోపాటు వారి లైసెన్సులు రద్దుచేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి స్వరూపారాణి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ ఆగ్రో రైతు సేవాకేంద్రం, హకాకేంద్రం, ఆగ్రో రైతు సేవాకేంద్రం-2తోపాటు ఎరువుల దుకాణాలను గజ్వేల్ ఎడిఎ బాబునాయక్, ఎఒ నాగరాజులతో కలిసి తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి స్వరూపారాణి మాట్లాడుతూ డీలర్లు రోజు వారి స్టాకు నిల్వలను అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ప్రతి రైతుకు ఒకటి లేదా రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వాలని తెలిపారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు ఆరైతు పూర్తివివరాలను నమోదు చేయాలని అన్నారు.

**మోతాదుకు మించి యూరియాను వాడవద్దు..**

రైతులు ఎకరానికి 3నుండి 5బస్తాల యూరియాను మోతాదుకు మించి వాడుతున్నారని, అలా వాడితే పంటలకు అధిక మొత్తంలో చీడపీడలు ఆశిస్తాయని, పంటదిగుబడి తగ్గిపోతుందని, నిస్సారం అయి సేంద్రియ కర్బనం తగ్గిపోతుందన్నారు. ఒక ఎకరానికి ఒక బస్తా యూరియా మాత్రమే వాడాలన్నారు. ప్రస్తుతం అన్ని ఎరువుల దుకాణాల వద్ద నానో యూరియా అర లీటర్ల బాటిల్ ఇఫ్కో కంపెనీకి సంబంధించినది అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దీనిని కూడా రైతులు అన్ని పంటలకు పైపాటిగా వాడవచ్చునని, ఒక అర లీటరు బాటిల్ ఒక యూరియా బస్తాతో సమానం అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఎవరు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉన్నచో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు




బొమ్మరెడ్డిగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల

**చౌటకూర్, జూలై 26, ప్రభాతవార్త:**
చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు. శనివారం ఆమె పాఠశాలను సందర్శించారు. ప్రార్థన సమయం కంటే ముందుగానే పాఠశాలకు హాజరుకావాల్సిన ఉపాధ్యాయులు పుష్పలత, అనురాధ. జ్యోతి ఆలస్యంగా విధులకు రావడంతో ఆ ముగ్గురికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు. ప్రార్థన సమయం ముగిశాక విధులకు రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రార్థన సమయానికంటే ముందుగానే విధులకు హాజరవ్వాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ హెచ్చరించారు.

## ఈత మొక్కలను సాగు చేస్తే లాభాలు



ఈత మొక్కలను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**కొండాపూర్, జూలై 26, ప్రభాతవార్త:**
కొండాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలు మల్లేపల్లి, గొల్లపల్లి గ్రామపంచాయతి నర్సరీలకు మండల అధికారి ఎం.సత్తయ్య, ఎంపివో శ్రీనివాస్, ఎపిఒ వీరప్పలు కలిసి నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎం.సత్తయ్య మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలను పరిశీలించి అందులో ఉన్న ఈత మొక్కలను సాగుచేస్తున్న నర్సరీలను ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈత మొక్కల లాభాలగురించి వాళ్లకు వివరంగా తెలియజేశారు. అందులోభాగంగానే కమ్యూనిటీస్థలంలో పెట్టిన మొక్కలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా కదం తొక్కాలి

**-జిల్లా బిజెపి అధ్యక్షులు శంకర్‌ముదిరాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్

**సిద్దిపేట రూరల్, జూలై 26, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా కాషాయపు జెండాను ఎగరవేయడానికి కార్యకర్తలు సైనికుల్లా కదం తొక్కాలని జిల్లా బిజెపి అధ్యక్షుల బైరి శంకర్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. అక్బర్‌పేట-భూంపల్లి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో శనివారం వేర్వేరుగా నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి తోడు సంక్షేమ పథకాలు అర్హులకు చేరడం లేదని కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వలన జరుగుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర సర్కారు ఇచ్చే నిధులతోనే గ్రామ పంచాయతీలు కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్ఠానం తప్పకుండా గుర్తిస్తుందన్నారు. సమావేశాల్లో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీనాయకులు సుధాకర్‌రెడ్డి, చిక్కుడు చంద్రం ముదిరాజ్, లావణ్య, మంకిడి స్వామి, తుంగ కనకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**-విధులల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**
**-జిల్లా ఎస్పి శ్రీనివాసరావు**



టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జూలై 26, ప్రభాతవార్త:**
పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాస రావు హెచ్చరించారు. శనివారం టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలన్నారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి రివార్డు, అవార్డులు అందజేస్తామన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్‌ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది ఎవరికీ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను నమోదు చేయలన్నారు. స్టేషన్‌లో రికార్డులైన పార్ట్ 1,5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, అదేవిధంగా డైల్ 100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలన్నారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేకనిఘా ఉంచాలన్నారు, కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, అల్లాదుర్గ్ సిఐ రేణుకరెడ్డి, మధుసూదన్‌గౌడ్, ఎస్సై, ఇన్స్పెక్టర్, సందీప్‌రెడ్డి టేక్మాల్ ఎస్సై రాజేష్ ఉన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు



ఇందిరమ్మ ఇళ్లుకు భూమి పూజ చేస్తున్న పావనియాదవ్

**ఘట్‌కేసర్,జూలై26, ప్రభాతవార్త:** అర్హులైన ఇళ్ల లేని పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షలతో ఇళ్ల నిర్మించి ఇస్తుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 6, 11 వార్డుల్లో శనివారం వారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పలు చోట్ల ఇండ్లకు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఇళ్లు లేని పేదలందరికి ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేయాలనే సంకల్పంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని వారు తెలిపారు. లబ్దిదారులు అధికారుల సూచనలు పాటిస్తూ సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తిచేసుకొని గృహప్రవేశాలు చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లిశ్రీనివాస్, యువజనకాంగ్రెస్‌అధ్యక్షులుబొక్కసంజీవరెడ్డి, ఎవాదళ్‌అధ్యక్షులురాజారత్నం, నాయకులుఎండి. సిరాజుద్దిన్, ఎం. అబ్దుల్‌ఖయ్యూమ్, ఖలీం, కడుపొల్ల రాజు, సల్మాన్‌రాజు, బాలకృష్ణ, సాయి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూలై 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాంను మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి కలిసి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైనచర్యలుతీసుకోవాలని ఫిర్యాదు అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పట్లగౌరవం లేకుండా కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల కార్తీక్‌రెడ్డి, రఫియుద్దిన్, కృష సల్మాన్‌రాజ్, సాయికుమార్‌లు ఫిర్యాదు చేశారు.

## ఢిల్లీలో సంతోష్‌ను కలిసిన సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై26, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్రకార్య వర్గసభ్యులు -ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి శనివారం బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) బిఎల్.సంతోష్‌ను కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సుదర్శన్‌రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన అనంతరం పార్టీ సంస్థాగత వ్యవహారాలు చూస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్.సంతోష్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. ఆయన వెంట బిజెపి నాయకులు గొంగళ్ల బాలేశ్, రమేశ్‌నాయుడులు ఉన్నారు.

## గోదారంగనాయక స్వామికి శేషవాహన సేవ



**ఘట్‌కేసర్, జూలై26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం నిత్యవిధి, శేషవాహనసేవ, హనుమంత వాహనసేవ ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య స్వామి, అమ్మవార్లకు పూజాది కార్యక్రమాలు జరిగాయి. ఆలయం చుట్టూ ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. భక్తులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేయగా అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆదివారం నిత్యవిధి, అశ్వవాహన సేవ, సాయంత్రం గజవాహన సేవ జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**దుద్యాల్, జూలై 26, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా శనివారం దుద్యాల్ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తహసిల్దార్ కిషన్ నాయక్ కి మెమోరాండం సమర్పించారు. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యల ు ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, జీవో నంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధన ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అ ఎకూలంగా మార్చాలని, ఉపాధ్యాయుల అన్ని క్యాడర్ల బదిలీలు, ప్రమోష న్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏ ల ు సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లుల ను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి సి యూఎస్ పి సి నాయకులు యుటిఎఫ్ మండల అధ్యక్షులు మల్లప్ప, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేష్, సుధాకర్ రావు, రవి, ముకుంద రెడ్డి, సంపత్ కుమార్, అభయ్ కుమార్, స్వాతి, చందర్, రవీందర్ గౌడ్, వెంకటయ్య, పారిజాత పాల్గొన్నారు.

## బురదమయంగా మారిన రోడ్డు

**పెద్దేముల్, జూలై 26, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గాజీపూర్ వాగు వద్ద బీటి రొడ్డు వేయక బురదమయంగా మారింది. దీంతో వాహనాలు స్కిడ్ కావడంతోప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గాజీపూర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బ్రిడ్జికి రెండు వైపులా రొడ్డు వేయలేదు. దీంతో గుంతలమయంగా మారి ఎన్నోప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తరచు ప్రమాదాలు సంబవిస్తుండటంతో మట్టి వేసి వదిలేసారు. ప్రస్తుతం గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకుబ్రిడ్జికి రెండు వైపులా బురదమయంగా మారి వాహనాలు స్కిడ్ కావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అంతేగాకుండా మట్టి రొడ్డుపై గుంతలు పడటంతో నరకయాతన పడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు విన్నవించిన పట్టించుకునేనాథుడే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిత్యం ఇదే మార్గములో పయనించే పాలకులకు, అధికారులకు ఇవేమి కనిపించడంలేదాఅని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి బురదమయంగా మారిన బ్రిడ్జి వద్ద రొడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురుకోరుతున్నారు.

# రోడ్లకోసం బిజెపి నాయకుల రాస్తారోకో




నిరసన చేస్తున్న నాయకులను నిలువరిస్తున్న పోలీసులు

**నవాబుపేట జూలై 26, ప్రభాతవార్త :** మండలంలోని ప్రధాన రోడ్లతో పాటు అనుబంధ రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారినా పట్టించుకునే నాథుడు లేరని బిజెపి మండల నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసన కార్యక్రమాన్ని నిలువరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యాలయంలో సమావేశంమై రోడ్ల పరిస్థితిపై మాట్లాడారు. కాంట్రక్టర్ల నిర్లక్ష్యదోరని, ప్రజా ప్రతినిధుల చేతకాని తనానానికి, అధికారులు పనితీరుకు నిదర్శంగా రోడ్లు అధ్వానంగా మారాయని వారు దుయ్యబట్టారు. ఒత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన రోడ్డు పనులు నిర్వహింస్తున్నా నేటికి పూర్తికాలేదని ఇది ప్రజా ప్రతినిధుల, కాంట్రాక్టర్ల నిర్లక్షానికి నిలువెత్తు సాక్షమని వారాన్నరు. అధికారులు సహితం న్మికు నిరేత్తినట్లు వ్యవహరించడంతో మండల ప్రజలకు ఈ దుస్థితి దాపురించిందని వారు వ్యాంగ్యాస్త్రాలు సంధించారు. అత్యవపర పరిస్థితుల్లో ఈ రోడ్లపై ప్రయాణం నరకప్రాయమని వారు అన్నారు. గతంలో కూడా బిజెపి ఆధ్వర్యంలో ధార్నా చేస్తేతప్ప రోడ్డు పలనులు ప్రారంభించని దుస్థితి ఉందని వారు గుర్తుచేశారు. చేవెళ్ళ ఎమ్మెల్యే సంత మండలంలో రోడ్లు పరిస్థితి ఈ విధంగా ఉండటం విచారకరమని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రాక్టర్లతో రోడ్ల నిర్మాణంపై సమీక్షా నిర్వహించి సమస్యను పరిస్కరించాలని వారు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఐటి సెల్ కోకన్వినర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జగన్, మండల అధ్యక్షుడు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు నిర్సింహులు, మల్లేశం, రాములు, గోపాల్, పాండురంగారెడ్డి, రాంరెడ్డి, శివప్రభు, మనికంఠ, లక్ష్మన్, శ్రీకాంత్, శివసాయి, తదితరులు పాల్గోన్నారు.

## స్కావెంజర్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి




**కోట్‌పల్లి, జూలై 26, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలో పాఠశాలలో గత సంవత్సరం నుండి పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల పారితోషకంను వికారాబాద్ జిల్లా కలెక్టర్ వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. శనివారం నాడు బంట్వారం మండల పరిధిలోని రోంపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. 317, జీవోతోస్థానికస్థానికత నుకోల్పోయిన ఉపాధ్యాయులకువారి సొంత జిల్లాలకు పంపాలని జిల్లాలో 610, జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. అదే విధంగామోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలన్నారు. గత విద్యా సంవత్సరం పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియమించబడిన వారికి పారితోషకము మూడు నెలలకి ఇచ్చి ఇప్పటి వరకు ఎనిమిది నెలల పారితోషకం ఇవ్వడంలో జిల్లా విద్యాశాఖ, జిల్లా కలెక్టర్ తాత్సారం చేస్తున్నారనిరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317, జీవోను సవరిస్తానని అధికారంలోకి వచ్చి కేవలం మ్యూచువల్ భార్యభర్తల బదిలీలనుకు అనుమతి ఇచ్చిస్థానికత కోల్పోయినఉద్యోగ ఉపాధ్యాయులను గుర్తించక పోవడం ఏమిటని ఇప్పటికే నిరుద్యోగంతో యువకులు కొట్టు మిట్టాడుతునారన్నారు. జిల్లాలో స్థానికేతరులుచేయడం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అలోచించి జిల్లా నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చకుండ ముందు జాగ్రత్తలుతీసుకోవాలనివారుపేర్కొన్నారు, టీఎస్‌యుటీఎస్ అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నవాబుపేటఅధ్యక్ష ప్రధానకార్యదర్శులరవిందర్, పి, రమేష్, పాల్గోన్నారు,

## జయకృష్ణ కు మాతృ వియోగం

**బొంరాస్‌పేట్, జులై 26, ప్రభాతవార్త:** అధికార పార్టీ సీనియర్ నాయకుడు మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జయకృష్ణ కు మాతృ వియోగం సంభవించింది. ఆయన మాతృ మూర్తి ప్రమీలదేవి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి క న్ను మూశారు. ఆమె మరణ వార్త తెలిసి ఆయనస్వగ్రామంమెట్లకుంటలోవిషాద చాయాలు అలుముకున్నాయి. శనివారం తెల్ల వారుజాము నుండే ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు అధికార విపక్ష నేతలు ఆయన అభిమా ులు మాతృ మూర్తికి పూలదండలు వేసి ఘన నివాళులు నివాళ్ళు అర్పించారు. మాతృ వియోగంతో భాద పడుతున్న చైర్మన్ జయకృష్ణను పలువురు నేతలు ఓదార్చారు. మధ్యాహ్నం ఒంటిగంటకుఆమెఅంత్యక్రియలు నిర్వహించారు . ఇందులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, పార్టీ మండలాద్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, నరసింహ నాయుడు బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబయ్య నాయుడు బారాస పార్టీ మండల ఉపాధ్యక్షుడు రవిగౌడ్, బలిజ మల్లేశ్ బాల్ రాజ్ గౌడ్ ఉన్నారు

## కార్గిల్ వీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**-రిటైర్డ్ ఆర్మీ వెటరన్ కల్నల్ వెంకటేశ్వర్‌రావు**

**చేవెళ్ల, జూలై26, ప్రభాతవార్త :** కార్గిల్‌వీరుల త్యాగాలను స్మరించుకోవాలని, ఆర్మీ జవానుల చరిత్రను యువతకు అదర్శంగా తీసుకోవాలని రిటైర్డ్ ఆర్మీ వెటరన్ కల్నల్ వెంకటేశ్వర్‌రావు సూచించారు. శనివారం శంకర్‌పల్లి మండలం దోంతన్‌పల్లి గ్రామ శివారులోని ఐబిఎస్ కళాశాలలో కార్గిల్ విజయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఐబిఎస్ కళాశాలలో క్రీడల ఫిట్‌నెట్ క్లబ్ టీం విఐపిఎస్ జాతీయ భక్తితో విద్యార్థులు ఉత్సాహంగా కార్గిల్ విజయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్గిల్ యద్ధ సమయంలో భారత జవాన్లు చూపిన ధైర్యం సమనశక్తి సంకల్పానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ ఆర్మీ వెటరన్ కల్నల్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ యుద్ద సమయంలో భారత సాయుధ దళాల వీరత్వాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వీర జవానుల త్యాగాలను యువత ఎప్పటిప్పుడు స్మరించుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్ది దేశభక్తిని పెంపోందించుకోవాలన్నారు. సరిహద్దుల్లో జవాన్లు ఉండటం మూలంగానే మనం స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క విద్యార్ది దేశ భక్తితో పాటు వీరజవానుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధ్యాపకులు శైలేందర్ సింగ్ బిష్ట్, శ్వేతా సింగ్, మాధవి గరికపార్దిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా అలోచించాలని, దేశం కోసం సమయం కేటాయించాలన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహావిష్కరణ

**ఘట్‌కేసర్‌రూరల్, జూలై26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కమిషన్



ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోరకు నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెముల గ్రామం లక్ష్మీనగర్ కాలనీలో జగద్గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కర్యాక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి హక్కులకు భంగం కల్గిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్‌టీఎస్సీల హక్కుల పరీరక్షణను కాపాడడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సేవాలాల్‌ఎడ్యుకేషన్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, కో ఆర్డినేటర్ రాథోడ్, భానోతులక్ష్మీ, గిరిజన రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు స్వరూప, నాయకులు గుగులోతు సాలమ్మ, ఓయూ జేఏసీ అధ్యక్షుడు జి. చంటినాయక్, బీమ్ల నాయక్, బీచ్చ నాయక్, శ్రీశైలం, సుమన్, రణం తదితరులు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్

## లోతట్టు వంతెనకు మరమ్మతులు

**బొంరాస్‌పేట్, జూలై 26, ప్రభాతవార్త:** నాణ్యతకు నీళ్ల శీర్షిక‌న ప్రచురితమైన వార్త కథ నానికి అధికారులు స్పందించారు. మండల పరిధిలోని మదనపల్లి తండా నుండి పర్గి మండలం ఇబ్రహీం పూర్ తండా వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ ప ఎల లో భాగంగా మదన్ పల్లి తండా దగ్గర నిర్మిస్తున్న లోతట్టు వంతెన పై వేసిన సీసీ అప్రోచ్ రోడ్డు నాణ్యత లోపంతో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి కొట్టుకొని పోయింది. ఇదే విషయమైఖి నాణ్యతకు నీళ్లుశీర్షికన24వతేదీనవార్తలో కథనం ప్రచురితమైంది. వార్త కథనం పై స్పందించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం ధ్వంసమైన లోతట్టు వంతెన ను స్థానిక ముఖ్య నేతలతో కల్సి పరిశీలించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లోతట్టు వంతెనకు మరమ్మతు ప నులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు. ఇది కూడాఖి షాడో ఎమ్మెల్యేకు 20శాతం కమిషన్‌ఖిశీర్షికన వార్తాలో కథనం ప్రచురితం అయ్యింది. వరుస వార్తా కథనాలతో వత్తిడి పెరగడం తో స్పందించిన అధికారులు ధ్వంస మైన లోతట్టు వంతెనకు మరమ్మతు ప నులు చేపట్టారు. దీంతో నిలిచిన రాక పోకలు మళ్ళీ ప్రారంభం కాగా తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల అక్షర సమరం చేస్తున్న వార్తాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

**దౌల్తాబాద్, జూలై 26 ప్రభాతవార్త:**



వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను శనివారంరోజు పరిగి డీఎస్పీ ఎన్. శ్రీనివాస్‌ఆకస్మికతనిఖీ చేసిరికార్డుల నుక్షుణంగాపరిశీలించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ..పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.

కమ్యూనిటి పోలిసింగ్, సీసీటీవిల ఉపయోగాలు మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆన్‌లైన్‌లో ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దని పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని, దయల్ 100 పైన వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీస్‌స్టేషన్‌లో ఉన్నటువంటి సిబ్బందిక వారివారి గ్రామాలలోవీపీఓలుగా ఉండేవారిని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకోవాలని అన్నారు. కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, దౌల్తాబాద్ ఎస్‌ఐ బి. రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# పిఆర్‌సి ని వెంటనే అమలు చేయాలి..

**ఆమనగల్లు, జూలై26, ప్రభాతవార్త:** అధికారంలోకి రాగానే విద్యారంగ సమస్యలు పరిష్కారించి ఉపాధ్యాయులకు పిఆర్‌సి వెంటనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (టిఎస్‌ఎస్టీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సర్కారు ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్దిని నిరూపించుకునేందుకు పిఆర్‌సి నివేదికను వెంటనే తెప్పించుకొని వాటి అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమనగల్లు, కడ్తల మండలాలలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వాలను సేకరించారు. ఈసంధర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ఇప్పటికే రెండు సంవత్సరాల కాల పరిమితి పూర్తయినందున ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నూతన పిఆర్‌సిని, పెండింగ్ డిఏలను, నూతన ఆరోగ్య కార్డులను వెంటనే అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా తరగతుల సెక్షన్‌లను ఏర్పాటులో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలని పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనుకోవడం సమంజసం కాదని వారు అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనడం వలన ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచనలను పున:సమీక్షించాలని కోరారు.



అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ పేరుకు పోయిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి ప్రతినెలా 700 కోట్లు విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలకు కనీస అవసరాలు తీర్చుకునే సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం నూతన పాఠశాలలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సర్దుబాటు హేతుబద్ధంగా లేదని, టీచర్లు తీవ్ర మానసిక ఆందోళనకు లోనవుతున్నారని, దీని ప్రభావం విద్యా బోధనపై చూపిస్తుందని ఆయన ఆవేదన వెల్లిబుచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, భార్గవి, ఏఐఎస్టీఎఫ్ నాయకులు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పరమేశ్, మండల నాయకులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, క్రాంతికుమార్, రజాక్ తదితరులు ఉన్నారు.

## అలుగు పారుతున్న లక్నాపూర్ ప్రాజెక్టు



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం లక్నాపూర్ ప్రాజెక్టు అలుగెల్లింది. నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు సగం వరకే నిండిన ప్రాజెక్టులోకి శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తి స్థాయి నీటి మట్లానికి చేరుకుంది. శుక్రవారం ఉదయం అలుగు మీదుగా నీరు ప్రవహించింది. జిల్లాలో మూడు మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఇదొకటి. దీని కింద 2వేల పై చిలుకు ఆయకట్టు భూములు ఉన్నాయి.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**జిల్లెడుచౌదరిగూడెం, జులై, 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాక్యలు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై జిల్లెడు చౌదరిగూడ మండల పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిని దూషించిన కౌషిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో కొందుర్గు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లెడు చౌదరిగూడ మండల మాజి ఎంపిటీసిల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, గోవర్ధన్‌గౌడ్‌లు ఉన్నారు.

## మండలంలో కురుస్తున్న వర్షం

**జిల్లేడుచౌదరిగూడెం, జులై, 26 ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గత నాలుగు రోజులుగా వర్షం కురుస్తుంది. మండలంలో ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షపు జల్లులతో వాతవరణం మొత్తం చల్లబడిపోయింది. రైతులు వ్యవసాయ పనుల్లో నమగ్నమైపోయారు. వరిపంటలు వేసుకునే రైతులు పొలాలను చదను చేసుకుంటున్నారు. వర్షపునీరుచెరువులకుచేరుకునిఅలుగులుపారేందుకు సిద్దమవుతున్నారు. వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగలేదని మండల అధికారులు తెలిపారు.

## యూరియా కొరత లేదు: ఏడిఓ

**ఆమనగల్లు, జూలై26, ప్రభాతవార్త:** ఆమనగల్లు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని ఆమనగల్లు డివిజన్ వ్యవసాయశాఖ సంచాలకురాలు శోభారాణి తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు ఆగ్రోస్ ద్వారా రైతులకు సరిపడా యూరియాను మార్క్‌ఫెడ్ ద్వారా క్రమం తప్పకుండా సరఫరా చేస్తామని ఆమె వివరించారు. శనివారం మాడ్గుల మండల కేంద్రంలో యూరియా గోదాంను ఆమె పరిశీలించారు. యూరియా స్టాకు గురించి ఏఓ అరుణకుమారి ఏడిఓ శోభారాణికి వివరించారు. ఈమేరకు శోభారాణి మాట్లాడుతూ ఫ్యాక్స్, ఆగ్రోస్‌తోపాటు మన గ్రోమోర్, ప్రైవేటు డీలర వద్ద కూడా యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. యూరియా గురించి రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అధికారి శోభారాణి తెలిపారు.

## ఆమనగల్లుకు 508 కొత్త రేషన్‌కార్డులు మంజూరు




**ఆమనగల్లు, జూలై26, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలానికి ప్రభుత్వం 508 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసిందని తహశీల్దార్ సిహెచ్ అనిత తెలిపారు. అలాగే మరో 1530 కార్డులలో నూతన పేర్లు నమోదైన కార్డులు మంజూరయ్యాయన్నారు. మంజూరైన కొత్తరేషన్‌కార్డులను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా జూలై 28న స్థానిక రైతువేదిక భవనంలో పంపిణి చేస్తున్నట్లు ఆమె వివరించారు. కార్డులు మంజూరైన వారు తప్పకుండా విచ్చేసి రేషన్‌కార్డులను స్వీకరించాలని తహశీల్దార్ సూచించారు.

## నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం పర్యటన



**ధారూరు, జులై 26, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం సభ్యులు రెండు రోజులుగా పర్యటిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామాన్ని సందర్శించగా, శనివారం నాగారం గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, చేపట్టిన అభివృద్ధి ప నులు, పెన్షన్‌లు, గ్రామపంచాయతీల్లో రికార్డులు, కేంద్రప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి కింద అమలు చేసిన పథకాలు, ఉపాధిహమీ పథకంపై గ్రామాల్లో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అమలు చేసిన పథకాలు, అభివృద్ధిలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్డు, మురికి కాలువలు, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎలాంటి పథకాలు అమలు అవుతున్నాయో అనే విషయాలపై గ్రామ ప్రజలతో మాట్లాడి ఆరా తీశారు. రికార్డులకు అ నుగుణంగా ప నులు నిర్వహించారా లేదా.. చేపట్టిన ప్రాంతాలకు వెళ్లి తమ కెమెరాల్లో ఫొటోలు తీసుకున్నారు. ఉపాధిహమీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు అందించిన పనిదినాలు, గ్రామాల్లో నర్సరీల నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు వంటివి పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీల్లో రికార్డుల ు పరిశీలించారు. పొదుపు సంఘాలలో మహిళలు తీసుకున్న రుణాలు ఎన్ని, వాటిని ఏ విధంగా ఉపయోగించారని మహిళలకు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం గడ్డమీద గంగారంలో బృందం పర్యటిస్తుందని ఎంపీడీవో నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ సి జోసెల్ బోసెఫ్, వికారాబాద్ డిఆర్డిఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ ఉమేష్ కుమార్, పిఆర్ డిఈ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి నరసింహులు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, పంచాయతీరాజ్ ఏఈ సమీర్, ప్రణీత్, హౌసింగ్ ఏఈ ఉపేందర్ ,ఏపీవో రాములు, ఏపిఎం అంజిలయ్య, టిఏ వినయ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

**కొడంగల్, జులై 26ప్రభాతవార్త :** అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని పీఆఈర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, మండల విద్యాధికారి రాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తు పదవి విమరణ పొందుతున్న యాదగిరి పదవి విరమణ సన్మాన కార్యక్రమం శనివారం స్దానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పీఆర్టీయూ మండల అధ్యక్షులు అబ్దుల్‌హక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వారు హాజరై యాదగిరి దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాదగిరి తన ఉద్యోగ బాధ్యతలను అంకిత భావంతో నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ ఉమ్మడి పాలమూరు, వికారాబాద్ జిల్లాల పీఆర్టీయూ నాయకులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**కీసర, జులై26, ప్రభాతవార్తః**

ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒప్పుకున్న విదంగా ప్రతి నెల 700 కోట్ల రూపాయలను విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విదంగా మెడికల్ రీయింబర్స్మెంట్ మీద వేసిన సీలింగ్‌ను వెంటనే ఎత్తివేసి మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకుని 50 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ ఆఫీసర్, కార్మిక సంఘాల (టిజిఈజేఏసి) పిలుపు ఇచ్చిన అన్ని స్దాయిలలో ఉన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) ప్రాధమిక సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొంటారని హామీ ఇచ్చారు